# పరిశోధనలకు సులభంగా.. ప్రచారానికి ప్రధాన సాధనంగా



పోటీ పరీక్షల ప్రత్యేకం

సైన్స్ అండ్ టెక్నాలజీ

## Storage devices CD (Compact Dise)

- ఇది అత్యంత ప్రసిద్ధి చెందిన తక్కువ ఖరీదులో లభించే ఒక ఆప్టికల్ డిస్క్
- దీనిలో ఆడియో, వీడియో ఇతర అనేక రకాల ఫార్మాట్‌లకు చెందిన ఫైల్స్‌ను డిజిటల్ రూపంలో నిల్వ ఉంచవచ్చు.
- దీనిలో లేజర్ సహాయంతో సమాచారాన్ని ముద్రిస్తారు.

**DVD (Digital video Disk)**

- దీన్నే సూపర్ డెన్సిటీ డిస్క్ అని కూడా పిలుస్తారు.
- 1995లో ఫిలిప్స్, సోనీ, తోషిబా, పానసోనిక్‌ల ద్వారా రూపొందించిన ఈ డీవీడీని సమాచారాన్ని డిజిటల్ రూపంలో నిల్వ చేయడానికి ఉపయోగిస్తారు.
- CDతో పోల్చినప్పుడు అదే పరిమాణంలో ఉన్నప్పటికీ కూడా దాని కంటే నాలుగింతలు ఎక్కువ సమాచారాన్ని దీనిలో నిల్వ చేయవచ్చు. దీని స్టోరేజ్ కెపాసిటీ 4.7 GBల నుంచి 17.8 GB వరకు ఉంటుంది.

**హార్డ్ డిస్క్ డ్రైవ్**

- ఇది డిజిటల్ సమాచారాన్ని నిల్వ చేసే ఒక స్థిరమైన సాధనం.
- దీనిలో మాగ్నటిక్ మెటీరియల్ కోడ్ చేసిన రొటేటింగ్ డిస్క్‌లపై సమాచారం నిల్వ చేయవచ్చు.

**ఫ్లాపీ డిస్క్**

- చాలా తక్కువ పరిమాణంలో ఉన్న సమాచారాన్ని నిల్వ చేయడానికి ఉపయోగిస్తాం.
- హార్డ్ డిస్క్ కంటే నెమ్మదిగా పని చేస్తుంది.
- ఐరన్ ఆక్సైడ్ పూత కలిగిన ఒక ప్లాస్టిక్ డిస్క్ సన్నని గుండ్రని ఆకారంలో ఉంటుంది.
- ఈ ఫ్లాపీ డిస్క్‌లు మూడు రకాల సైజుల్లో కనిపిస్తాయి.
  1. 8 inch 2. 5.25 inch
  3. 3.5 inch

**బ్లూ రే డిస్క్**

- డీవీడీల కంటే కూడా అధునాతనమైన ఈ బ్లూ రే డిస్క్‌ల్లో 25 GB వరకు dataను నిల్వ చేయవచ్చు.
- DVDలో రెడ్ లేజర్ ఉపయోగిస్తుండగా బ్లూ రే లోపల బ్లూ లేజర్‌ను ఉపయోగపడుతుంది.

**పెన్ డ్రైవ్**

- దీన్నే ఫ్లాష్ డ్రైవ్ అని కూడా పిలుస్తారు.
- ఇది ఫ్లాష్ మెమరీని కలిగి ఉంటూ సమాచారాన్ని నిల్వ చేయడానికి ఉపయోగింపబడుతుంది.
- ఇది ఫ్లాపీ డిస్క్‌ల కంటే తక్కువ పరిమాణంలో ఉంటుంది.
- పోర్టబుల్ USB ద్వారా పని చేస్తుండటం వల్ల ఒక చోట నుంచి మరొక చోటుకు తీసుకెళ్లడానికి సులువుగా ఉంటుంది.
- ఇందులో సమాచారాన్ని మళ్లీ మళ్లీ రాసుకునే సౌలభ్యం ఉంటుంది.

**ఇంటర్నెట్ (అంతర్జాలం)**

- సమాచారాన్ని ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి పంపడానికి ఉపయోగించే సాంకేతిక విధానాన్ని అంతర్జాలం అంటారు.
- మొదట అమెరికాలో ARPANET పేరు మీద రక్షణ అవసరాల కోసం ఇంటర్నెట్ ఏర్పాటైంది.
- దీన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చింది వింటన్ సెరఫ్, రాబర్ట్ కాన్ ( 1969). కాబట్టి వీరిని ఫాదర్ ఆఫ్ ఇంటర్నెట్ అంటారు.
- ఈ అంతర్జాలాన్ని ఉపయోగించి సమాచారాన్ని అక్షరాల రూపంలో, చిత్రాల రూపంలో, వీడియోల రూపంలో, ఆడియోల రూపంలో అత్యంత సులువుగా, వేగంగా పంపవచ్చు.
- ఈ అంతర్జాలాన్ని మొదటగా ఉపయోగించిన దేశం– అమెరికా (1960)

**ఇంటర్నెట్ వల్ల ప్రయోజనాలు**

- సమాచారం ప్రతి ఒక్కరికి అందుబాటులోకి రావడం వల్ల పరిశోధన అనేది చాలా సులభంగా మారింది
- ఒకరితో ఒకరు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం అనేది అత్యంత సులభంగా మారింది.
- మనకు పరిచయం లేని వ్యక్తులతో కూడా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడానికి సరైన అవకాశం లభిస్తుంది.
- డిజిటల్ రూపంలో సమాచారాన్ని ముద్రించి సరఫరా చేయడానికి వీలు కల్పిస్తుంది. కాబట్టి పేపర్‌ను పొదుపు చేయగలుగుతాం.
- తమ సంస్థల గురించి విస్తృత ప్రచారం కల్పించడానికి సంస్థలకు ప్రధాన సాధనంగా మారింది.

**ఇంటర్నెట్ వల్ల నష్టాలు**

- సైబర్ నేరాలు పెరిగిపోయి క్రెడిట్, డెబిట్ కార్డు నంబర్ల చౌర్యం, మోసం వంటి వాటికి అవకాశం పెరిగింది.
- కంప్యూటర్ వైరస్‌కు ప్రధాన మూలకారణం ఇంటర్నెట్
- ఇంటర్నెట్ ద్వారా వైరస్ ఒకచోటు నుంచి ఇంకొక చోటుకి విస్తృతంగా వ్యాపిస్తున్నాయి.
- ఇంటర్నెట్‌లో లభించే సమాచారం సరైనది కాకపోవచ్చు.
- ఇంటర్నెట్‌లో ఒకచోటు నుంచి మరొక చోటుకు పంపే మెసేజ్‌లు హ్యాకింగ్‌కు గురయ్యే అవకాశం ఉంది. దాని వల్ల భద్రతకు ముప్పు కలిగే అవకాశం ఉంది.

**ముఖ్యమైన కంప్యూటర్ పదాలు**

**ఇంట్రానెట్ :** ఒక సంస్థలో లభించే అంతర్గత ప్రైవేట్ నెట్‌వర్క్‌ను 'ఇంట్రానెట్' దీనివల్ల కార్పొరేట్ సంస్థల్లోని ఉద్యోగులందరికి కూడా సమాచారం అందుబాటులో ఉంటుంది.

**ఎక్స్‌ట్రానెట్ :** వ్యాపారానికి సంబంధించిన సమాచారాన్ని భద్రంగా ఒక చోటు నుంచి మరొక చోటుకు సరఫరా చేయడానికి ఇంటర్నెట్ ప్రోటోకాల్‌ను ఉపయోగించే ఒక ప్రైవేట్ నెట్‌వర్క్‌నే 'ఎక్స్‌ట్రానెట్' అంటారు.

**డొమైన్ నేమ్ :** డొమైన్‌నేమ్ అంటే యూజర్‌ల సమూహానికి కేటాయించిన నెట్‌వర్క్ వనరుల సమూహం

**ఉదా :** google.com, youtube.com

**బ్లాగ్ :** బ్లాగ్ అంటే ఒక వెబ్ సైట్ ఇది. ఒక వ్యక్తి అభిప్రాయాలను గాని అతని అనుభవాలను గాని తెలుపుతూ ఇతర సైట్లతో లింక్‌లను కలిగి ఉంటుంది.

**సెర్చ్ ఇంజిన్:** కొన్ని నిర్దిష్టమైన టాపిక్‌లపై అవసరమైన సమాచారాన్ని వెతికిపెట్టే ఒక సర్వీస్‌నే సెర్చ్ ఇంజిన్ అంటాం. ప్రఖ్యాతమైన సెర్చ్ ఇంజిన్‌లు www.google.com, Altavista, yahoo. com, Hotbot.com, Lycos.com, Excite.com

**చాటింగ్ :** చాటింగ్ అనేది ఒక టెక్స్ట్ ఆధారిత లేదా మల్టీమీడియా ఆధారిత సంభాషణ. ఇది ఇంటర్నెట్ ద్వారా కలుపబడిన ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది యూజర్ల మధ్యలో జరుగుతుంది.

**ఈ మెయిల్:** ఈ మెయిల్ అనేది సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే ఒక ఎలక్ట్రానిక్ పద్ధతి. ఈ మెయిల్ పితామహుడు రే టామ్ లిన్‌సన్.

**ఈ లర్నింగ్ :** యూసర్‌ల కొత్త విషయాలను నేర్చుకునేటటువంటి శిక్షణ పొందే ఎడ్యుకేషనల్ ప్రోగామ్‌నే ఈ లర్నింగ్ అంటారు.

- ఈ లెర్నింగ్ అనేది ఇంటర్నెట్ ద్వారా లేదా మామూలు కంప్యూటర్ ఆధారిత శిక్షణ

**ఈ – బ్యాంకింగ్ :** సాధారణంగా సంప్రదాయ పద్ధతిలో జరిగే బ్యాంకింగ్ కార్యకలాపాలను కంప్యూటర్ ద్వారా, ఇంటర్నెట్ ద్వారా చేసే విధానాన్ని ఇంటర్నెట్ బ్యాంకింగ్ అంటారు. ఈ బ్యాంకింగ్‌నే బ్యాంకింగ్ లేదా ఆన్‌లైన్ బ్యాంకింగ్ అని కూడా పిలుస్తున్నాం.

**ఈ షాపింగ్ :** సంప్రదాయ పద్ధతిలో ఒక దుకాణానికి వెళ్లి సరుకులను లేదా సేవలను కొనుగోలు చేయడం జరుగుతుంది. దానికి భిన్నంగా ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్ ద్వారా మనం సరుకులను, సేవలను కొనుగోలు చేసినప్పుడు లేదా అమ్మినప్పుడు దాన్ని ఈ–షాపింగ్ అంటాం.

**ఈ రిజర్వేషన్ :** బస్‌లు, రైల్వేలు, విమానాలు, హోటల్ రూమ్‌లు, సినిమా టికెట్‌లు, టూరిస్ట్ ప్యాకేజీలు లాంటి వాటన్నింటిని కూడా ఇంటర్నెట్ సౌకర్యం ద్వారా కంప్యూటర్‌తో మనం ఇంటి నుంచే రిజర్వేషన్ చేసుకున్నప్పుడు దాన్ని ఈ రిజర్వేషన్ అంటాం.

**సోషల్ నెట్‌వర్కింగ్ :** సామాజిక మాధ్యమాలు ఒక రకమైన విషయంలో ఆసక్తి కలిగిన కొంత మంది వ్యక్తులు ఆన్‌లైన్‌లో ఒక సమూహంగా ఏర్పడి, తమ అభిప్రాయాలను పంచుకునే వేదికనే సోషల్ నెట్ వర్కింగ్ అంటారు. ఇది ఆన్‌లైన్ ద్వారా వ్యక్తుల మధ్య సంబంధాల పెంపుదలకు కృషి చేస్తుంది. అత్యధిక ప్రజాదరణ కలిగిన సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లలో ఫేస్‌బుక్, వాట్సాప్, 'X' ప్రధానమైనవి.

- e- commerce (electranic commerce) : వ్యాపారానికి సంబంధించి సమాచారాన్ని పంచుకొని వ్యాపార లావాదేవీలను నిర్వహించడం కోసం టెలీకమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లను ఉపయోగించడాన్నే ఈ కామర్స్ అంటారు. సెండర్, రిసీవర్‌కి మధ్యలో ఎలక్ట్రానిక్ సమాచార రవాణానే ఎలక్ట్రానిక్ డాటా ఇంటర్‌ఛేంజ్ (EDI అంటారు.
- m-commerce : మొబైల్ ద్వారా వస్తువులను కొనుగోలు చేయడం, అమ్మకం లాంటి కార్యకలాపాలను చేయడం జరిగినప్పుడు దానికి m–commerce అంటాం. ఈ మొబైల్ కామర్స్‌ను మొదట 1997లో 'కెవిస్ డెఫి' ప్రారంభించాడు.

**కంప్యూటర్ భద్రత :** కంప్యూటర్ భద్రతనే సైబర్ సెక్యూరిటీ లేదా ఐటీ సెక్యూరిటీ అని అంటారు. కంప్యూటర్ల మధ్య జరిగే సమాచార రవాణాలో భద్రతను కాపాడటమే దాని ప్రధాన లక్ష్యం.

**కంప్యూటర్ వైరస్ :** వైరస్ అంటే 'వైటల్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్ అండర్ సీజ్'

- ఈ కంప్యూటర్ వైరస్ అనేది ఒక కంప్యూటర్ నుంచి మరొక కంప్యూటర్‌కు వేగంగా వ్యాప్తి చెందుతూ ఆ కంప్యూటర్ పనితీరులో జోక్యం చేసుకునే చిన్న సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాం.
- ఇవి కంప్యూటర్ పనితనాన్ని దెబ్బతీస్తాయి.

**నోట్ :** 1986లో సృష్టించిన మొదటి PC boot సెక్టార్ వైరస్ పేరు బ్రెయిన్

2. 1971 సృష్టించిన మొదటి కంప్యూటర్ వైరస్ పేరు క్రీపర్

**యాంటీ వైరస్ :** కంప్యూటర్‌లోకి ప్రవేశించిన వైరస్‌లను వెతికి నిరోధించే ఒక ప్రోగ్రామ్‌నే యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్ అంటారు. ఇది కంప్యూటర్‌కు హాని చేసే వైరస్‌లను తొలగిస్తుంది.

**మాల్ వేర్ :** మాల్‌వేర్ అంటే మెలీషియస్ సాఫ్ట్‌వేర్ అంటే దురుద్దేశం కలిగిన సాఫ్ట్‌వేర్. ఇవి మన కంప్యూటర్లలోకి ప్రవేశించి రహస్యమైన సమాచారాన్ని సేకరించడం, బ్యాంక్ పాస్‌వర్డ్‌లు, అకౌంట్‌లు, క్రెడిట్ కార్డు నంబర్ల లాంటి ముఖ్యమైన సమాచారాన్ని సేకరించి వేరే వారికి అందజేస్తాయి.

**Digital Certificate :** ఇంటర్నెట్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్ సురక్షితంగా ఉందని నిర్ధారిస్తూ ఇచ్చే పత్రాన్నే డిజిటల్ సర్టిఫికెట్ అంటాం.

**Digital Signature :** ఒక సమాచారం లేదా మెయిల్ కచ్చితంగా ఒక వ్యక్తి నుంచి వచ్చిందని నిర్ధారించుకోవడానికి ఉపయోగించే ఒక పద్ధతినే Digital Signature అంటారు.

**Fire Wall :** ఇది సాఫ్ట్‌వేర్ లేదా హార్డ్ వేర్‌పై ఆధారితమై ఉంటుంది. ఇది ఆ కంప్యూటర్ నెట్‌వర్క్ సురక్షితంగా ఉండటానికి సహాయం చేస్తుంది.

**పాస్‌వర్డ్ :** ఒక ప్రోగ్రామ్‌లోకి లేదా ఒక రిసోర్స్‌లోకి మనకు ప్రవేశం కోసం అందించే రహస్యమైన వర్డ్ పదాల సమూహం లేదా కొన్ని క్యారెక్టర్ల సమూహాన్ని పాస్‌వర్డ్ అంటారు.

**ఫైల్ యాక్సెస్ పర్మిషన్ :** నిల్వ చేయబడిన ఫైల్స్‌ను పరిశీలించేందుకు యూజర్‌కు ఇచ్చే అనుమతినే ఫైల్ యాక్సెస్ పర్మిషన్ అంటారు.

**ఐ.పి సెక్యూరిటీ ప్రొటోకాల్ :** ఇంటర్నెట్‌లో ఉన్న సమాచారం ప్రైవసీ, భద్రతకు అవకాశం కలిగించేటటువంటి ప్రొటోకాల్‌నే ఐ.పి సెక్యూరిటీ ప్రొటోకాల్ అంటారు.

**బ్లూ టూత్ :** తక్కువ దూరాల్లో సమాచారాన్ని ఒక చోట నుంచి మరొక చోటకి రవాణా చేయడానికి ఉపయోగించే ఒక వైర్‌లెస్ టెక్నాలజీ. దీన్ని 1994లో జాప్ హార్ట్‌సన్ కనుగొన్నాడు.

**బ్లూటూత్ ప్రయోజనాలు**

- ఎలాంటి వైర్‌లెస్ సహాయం లేకుండా సమాచారాన్ని రవాణా చేయవచ్చు.
- మన వ్యక్తిగత సమాచారానికి ఎటువంటి ముప్పు లేకుండా రవాణా చేయవచ్చు
- దీన్ని ఒకటి కంటే ఎక్కువ పరికరాల్లో అంటే ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, మ్యూజిక్ ప్లేయర్లు, ప్రింటర్ల లాంటి అనేక పరికరాల్లో ఉపయోగించవచ్చు.

**బ్లూటూత్ వల్ల నష్టాలు**

- బ్లూటూత్ ద్వారా జరిగే ఇంటర్నెట్ రవాణా వేగం అత్యంత నెమ్మదిగా ఉండటం వల్ల సమయ హరణం జరిగే అవకాశం ఉంది.

**బ్యాండ్ విడ్త్ :** ఇది డేటా ట్రాన్స్‌ఫర్ రేటును నిర్ధారిస్తుంది. సైకిల్ పర్ సెకండ్ లేదా హార్జ్‌లలో కొలుస్తారు.

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

## విద్య, ఉద్యోగ సమాచారం

### సీమెట్‌లో...

సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ (సీమెట్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- పోస్టులు: ప్రాజెక్ట్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ ఇంజినీర్, జేఆర్ఎఫ్, టెక్నికల్ అసిస్టెంట్, టెక్నికల్ సపోర్ట్ స్టాఫ్
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: డిసెంబర్ 12, 13
- వెబ్‌సైట్: www.cmet.gov.in

### ఎన్ఐఏలో...

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద (ఎన్ఐఏ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 31
- పోస్టులు: క్లినికల్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, నర్సింగ్ ఆఫీసర్, ఫార్మాసిస్ట్, ఎంటీఎస్, ఏవో
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 4
- వెబ్‌సైట్: https://www.nia.nic.in

### గోవా షిప్‌యార్డ్‌లో...

గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 12
- పోస్టులు: ప్రాజెక్ట్ ప్రొడక్షన్ కోఆర్డినేటర్
- విభాగాలు: మెకానికల్, ఎలక్ట్రికల్ (వెపన్, పవర్, మెషినరీ కంట్రోల్స్)
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 10
- వెబ్‌సైట్: http://www.goashipyard.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : ఫిజిక్స్, సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# తెలంగాణలోని సపాదలక్ష దేశానికి ఉన్న మరో పేరు?



గ్రూప్స్ ప్రత్యేకం

తెలంగాణ చరిత్ర

1. **ఇక్ష్వాకుల కాలంలో విధించిన పన్నులకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.**
   1. వృత్తులపై ఎలాంటి పన్నులు విధించలేదు
   2. భూమి శిస్తును ధాన్య రూపంలో చెల్లిస్తే మేయము అనేవారు
   3. పశువులపై పుల్లరి అనే పన్నును విధించేవారు
   4. భూమి శిస్తును ధర రూపంలో చెల్లిస్తే హిరణ్య లేదా ధేయం అనేవారు
2. **కింది వానిలో సరికాని దాన్ని గుర్తించండి.**
   1. అప్పనం అనేది రాజుకు కానుకల రూపంలో చెల్లించేది
   2. ఆలం అనేది ఇంటి పన్ను
   3. అడ్డుపట్ట అనేది సంతలో వ్యాపారస్తులపై పన్ను
   4. అంతరాయం అనేది పోకతోటల పైన విధించే పన్ను
3. **కాకతీయుల గ్రామపాలనలో ప్రవేశపెట్టిన ఆయగార పద్ధతి గురించి సరైన వాక్యాలను గుర్తించండి.**
   1. ప్రభుత్వం వీరి సేవలకు అగ్రహారములనే భూములను కేటాయించింది
   2. ఈ పద్ధతినే కుతుబ్ షాహీల కాలంలో బార బలూత, ఉత్తర భారత దేశంలో జాజ్‌మానీ పద్ధతి అంటారు
   3. వీరు గ్రామస్థులకు వస్తు సేవలు అందిస్తారు. ప్రతిగా సంవత్సరానికి కొంత ధాన్యాన్ని పొందారు
   4. ప్రతి గ్రామానికి 12 మంది ఆయగార్లు అనే సేవకులు నియమించారు
   1. బి, సి, డి 2. ఎ, బి, సి
   3. ఎ, బి, డి 4. పైవన్నీ సరైనవే
4. **కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
   1. నీతిసారం– రేచర్ల రుద్రుడు
   2. నృత్య రత్నావళి– జాయప్రసేనాని
   3. నీతి శాస్త్రముక్తావళి– బద్దెన
   4. ప్రతాపరుద్ర యశోభూషణం– విద్యానాథుడు
5. **కశ్మీర్, శ్రీలంక, టిబెట్ ప్రాంతాల నుంచి వచ్చిన బౌద్ధ సన్యాసులకు దానాలు చేసిన ఇక్ష్వాకుల కాలానికి చెందిన స్త్రీ ఎవరు?**
   1. అడవిశాంతి సిరి
   2. కొడబలిశ్రీ 3. మహాదేవి
   4. ఉపాసిక బోధిశ్రీ
6. **నాగార్జున కొండలోని బౌద్ధ కట్టడాలను ధ్వంసం చేసిన వారు?**
   1. పల్లవులు
   2. బృహత్పలాయనులు
   3. విష్ణుకుండినులు
   4. ఆనంద గోత్రికులు
7. **నాగార్జున కొండలో బుద్ధుని ధాతువును నిక్షిప్తం చేసి, మహా చైత్య విహారాన్ని పునర్మించిన అంతఃపుర స్త్రీ ఎవరు?**
   1. ఉపాసిక బోధిశ్రీ 2. మహాదేవి
   3. కొడబలిశ్రీ 4. శాంతిశ్రీ
8. **తెలంగాణకు సంబంధించి కింది ప్రాంతాల్లో ' సింహల విహారం' ఎక్కడ ఉంది?**
   1. నేలకొండపల్లి 2. ధూళి కట్ట
   3. ఫణిగిరి 4. నాగార్జున కొండ
9. **విష్ణుకుండినులు చేసిన శాసనాలు అవి అందించిన సమాచారానికి సంబంధించి తప్పుగా ఉన్నదాన్ని గుర్తించండి?**
   1. చైతన్యపురి శాసనం– హీనయాన బౌద్ధ విహారం నిర్మాణం
   2. తుమ్మల గుడి శాసనం– గోవింద రాజు విహారానికి గ్రామాలు దానం
   3. ఈపూర్ శాసనం– బ్రాహ్మణులకు గో, హిరణ్య, భూదానాలు చేయడం
   4. కాస్బూర్ శాసనం– దంతముఖ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన
10. **'హైదరాబాద్ హైదరాబాదీలకే' అనే నినాదం ఇచ్చిన సంస్థ ఏది?**
    1. నిజాం సబ్జెక్ట్ లీగ్
    2. స్టూడెంట్స్ ఆఫ్ యూనియన్ అండ్ ప్రోగ్రెస్
    3. ఉస్మానియా యూనివర్సిటీ గ్రాడ్యుయేట్
    4. యం.ఐ.యం
11. **కింది గ్రంథాలు వాటి రచయితలను జతపరచండి**
    1. బద్దెన ఎ. సకల నీతి సమ్మతం
    2. మొదటి ప్రతాపరుద్రుడు బి. చాతుర్వర్ణ చింతామణి
    3. హేమాద్రి సి. నీతి సారం
    4. మడిక సింగన డి. నీతి శాస్త్ర ముక్తావళి
    1) ఎ–4, బి–1, సి–3, డి–2
    2) ఎ–4, బి–1, సి–2, డి–3
    3) ఎ–4, బి–3, సి–2, డి–1
    4) ఎ–4, బి–2, సి–3, డి–1
12. **కుతుబ్‌షాహీల పాలనకు సంబంధించి కింది అధికారులను, వారి హోదాలను జతపరచండి.**
    1. ఫౌజ్‌దార్ ఎ. గ్రామాధికారి
    2. సర్‌సిమ్త్ బి. తరఫ్ పాలకుడు
    3. ముఖద్దం సి. గ్రామ అకౌంటెంట్
    4. కులకర్ణి డి. సర్కార్ పాలకుడు
    1. ఎ–2, బి–3, సి–1, డి–4
    2. ఎ–3, బి–2, సి–4, డి–1
    3. ఎ–3, బి–1, సి–2, డి–4
    4. ఎ–2, బి–1, సి–3, డి–4
13. **కింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**
    ప్రతిపాదన (ఎ) – అస్మక జానదం ఉన్న జిల్లా నిజామాబాద్ జిల్లా
    కారణం (ఆర్) – అస్మక జానపద రాజధాని బోధన్
    1) (ఎ) నిజం, (ఆర్) తప్పు
    2) (ఎ) తప్పు, (ఆర్) నిజం
    3) (ఎ), (ఆర్) రెండూ నిజం, (ఆర్) కు (ఎ) సరైనది
    4) (ఎ),(ఆర్) రెండూ నిజం, (ఆర్)కు (ఎ) సరైనది కాదు
14. **కింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**
    **ప్రతిపాదన (ఎ) :** ఆచార్య పరబ్రహ్మ శాస్త్రి అభిప్రాయం ప్రకారం శాతవాహనుల జన్మస్థలం నిజామాబాద్ ప్రాంతం
    **కారణం (ఆర్):** పురావస్తు శాస్త్రవేత్త పరబ్రహ్మ శాస్త్రి అభిప్రాయం ప్రకారం తెలుగువారు నివసించిన ప్రాంతం త్రిలింగ దేశం
    1. (ఎ) నిజం, (ఆర్) తప్పు
    2.(ఎ) తప్పు, (ఆర్) నిజం
    3. (ఎ), (ఆర్) రెండు నిజం, (ఆర్)కు (ఎ) సరైన వివరణ
    4. (ఎ),(ఆర్) రెండు నిజం, (ఆర్) కు (ఎ) సరైన వివరణ కాదు.
15. **కింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**
    **ప్రతిపాదన (ఎ):** సముద్ర వ్యాపార విశేషాలను మోటుపల్లి శాసనం తెలియజేస్తుంది
    **కారణం(ఆర్):** తెలంగాణలో లభ్యమైన తొలి శాసనాలు ప్రాకృతం భాషలో ఉన్నాయి
    1. (ఎ) నిజం, (ఆర్) తప్పు
    2. (ఎ) తప్పు, (ఆర్) నిజం
    3. (ఎ), (ఆర్) రెండూ నిజం, (ఆర్) కు (ఎ) సరైన వివరణ
    4. (ఎ), (ఆర్) రెండూ నిజం, (ఆర్) కు (ఎ) సరైన వివరణ కాదు
16. **పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో ఏ ప్రాంతాలు ఉండేవి?**
    1. 8 తెలుగు మాట్లాడే జిల్లాలు, 5 మరాఠీ మాట్లాడే జిల్లాలు, 3 కన్నడ మాట్లాడే జిల్లాలు
    2. 8 తెలుగు మాట్లాడే జిల్లాలు, 5 కన్నడం మాట్లాడే జిల్లాలు, 3 మరాఠీ మాట్లాడే జిల్లాలు
    3. 8 కన్నడం మాట్లాడే జిల్లాలు, 5 తెలుగు మాట్లాడే జిల్లాలు, 3 మరాఠీ మాట్లాడే జిల్లాలు
    4. 8 మరాఠి మాట్లాడే జిల్లాలు, 5 కన్నడం మాట్లాడే జిల్లాలు, 3 తెలుగు మాట్లాడే జిల్లాలు
17. **కింది వాటిని జతపరచండి**
    1. తెలంగాణలో బ్రహ్మదేవుని గుడి ఎక్కడ ఉంది ఎ. పొదనపాడు
    2. జైన దేవాలయం ఎక్కడ ఉంది బి. కొలనుపాక
    3. సపాద లక్ష దేశానికి ఉన్న మరో పేరు సి. అలంపూర్
    4. వేములవాడ చాళుక్యుల కాలంలో దక్షిణాణ గోదావరికి డి. సపాద లక్ష దేశం మంజీరా నది నుంచి మహాకాలేశ్వర వరకు భూభాగానికి ఉన్న పేరు
    1) ఎ–1 బి–2 సి–3 డి–4
    2) ఎ–3 బి–2 సి–1 డి–4
    3) ఎ–2 బి–4 సి–1 డి–3
    4) ఎ–4 బి–3 సి–2 డి–1
18. **కింది వివరాలను పరిశీలించి సరైన సమాధానాలను ఎంపిక చేయండి**
    **చారిత్రక ఆధారాలు** — **లభించిన ప్రాంతం**
    1. దున్నపోతు తల మట్టి బొమ్మ లభించిన ప్రాంతం ఎ. ఉప్పేరు (మహబూబ్ నగర్)
    2. కుక్కల మట్టి బొమ్మలు లభించిన ప్రాంతం బి. పోచంపాడు (నిజామాబాద్)
    3. కొమ్ములు తిరిగిన పొట్టేలు మట్టి బొమ్మలు లభించిన ప్రాంతం సి. పెద్ద బొంకూర్ (కరీంనగర్)
    4. దంతపు పూసలు, గాజులు లభించిన ప్రాంతం డి. నెల్లిమిల్లి(ఖమ్మం)
    సరైన సమాధానాన్ని గుర్తించండి
    1) ఎ–3 బి–2 సి–1 డి–4
    2) ఎ–4 బి–3 సి–2 డి–1
    3) ఎ–1 బి–3 సి–2 డి–4
    4) ఎ–1 బి–2 సి–3 డి–4
19. **కింది వాటిని జతపరచండి.**
    1. డాల్మెన్ ఎ. గ్రానైట్ రాళ్లతో చేసిన శవ పేటిక
    2. మెన్హిర్ బి. జంతువు రూపంతో చేసిన అస్థికల కుండ
    3. సర్కో ఫోగస్ సి. సమాధి చుట్టూ శిలాస్తంభాల ఏర్పాటు
    4. సిస్ట్ డి. భూమిపై ఉన్న శవపేటిక పై పెద్ద బండ రాళ్లు ఉంచడం
    1) ఎ–4 బి–3 సి–2 డి–1
    2) ఎ–4 బి–3 సి–1 డి–2
    3) ఎ–3 బి–2 సి–1 డి–4
    4) ఎ–2 బి–1 సి–3 డి–4
20. **షోడస మహా జనపదాలకు సంబంధించి దక్షిణ పథంలో ఉన్న జనపదం గురించి సరైనవి గుర్తించండి?**
    1. అస్మక రాజ్యాన్ని రుషభనాథుడు పాలించాడని జైన గ్రంథాలు తెలుపుతున్నాయి
    2. పోధన రాజధానిగా ఉన్న అస్మకరాజ్యం దక్షిణ భారతదేశంలోని ఏకైక జనపదం
    3. పాణిని తన అష్టాధ్యాయి గ్రంథంలో అస్మక, కళింగ రాజ్యాలను ప్రస్తావించాడు
    4. విష్ణు పురాణం ప్రకారం అస్మకుడు, మూలకుడు అనే ఇక్ష్వాకు రాకుమారులు దక్షిణాన రాజ్యాలు స్థాపించారు
    1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, సి, బి 4) ఎ, బి, సి, డి
21. **కింది వాటిని జతపరచండి**
    1. మణికారులు ఎ. సుగంధం తయారు చేసేవారు
    2. కమ్మరులు బి. లోహం తయారు చేసేవారు
    3. శిలవధికులు సి. రాతి కట్టడాలు నిర్మించేవారు
    4. గంధికులు డి. నగలు చేసేవారు
    1) ఎ–4 బి–3 సి–2 డి–1
    2) ఎ–4 బి–2 సి–3 డి–1
    3) ఎ–1 బి–4 సి–3 డి–2
    4) ఎ–1 బి–2 సి–3 డి–4
22. **కింది వాటిని జతపరచండి**
    **శ్రేణులు** — **వృత్తులు**
    1. సార్థవాహ శ్రేణి ఎ. నూనె పరిశ్రమకు చెందిన వర్తక సంఘం
    2. తేలిక శ్రేణి బి. సంగీత వాయిద్యాలు తయారు చేసే సంఘం
    3. మార్థక శ్రేణి సి. నీటి యంత్రాలకు చెందిన వర్తక సంఘం
    4. ఒదయంత్రిక శ్రేణి డి. దూర ప్రాంతాలకు వెళ్లి వస్తువలను విక్రయించే సంఘం
    1) ఎ–4 బి–3 సి–1 డి–2
    2) ఎ–4 బి–1 సి–2 డి–3
    3) ఎ–4 బి–3 సి–2 డి–1
    4) ఎ–3 బి–4 సి–1 డి–2

**సమాధానాలు**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1.1 | 2.2 | 3.1 | 4.1 | 5.4 | 6.1 | 7.4 | 8.4 |
| 9.4 | 10.1 | 11.4 | 12.2 | 13.3 | 14.3 | 15.3 | 16.4 |
| 17.2 | 18.1 | 19.1 | 20.4 | 21.2 | 22.2 | | |



డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్